క్లుప్తంగా

వైభవంగా రథోత్సవం



తలకొండపల్లి: మండలంలోని వెంకటాపూర్‌లోని లక్ష్మీనారాయణస్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఆదివారం తెల్లవారు జామున స్వామివారి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. వేద పండితులు మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేకంగా అలంకరించిన రథంపై లక్ష్మీదేవి సమేత నారాయణస్వామి విగ్రహాలను అధిష్ఠింపజేసి ఆలయ పరిసరాల్లో ఊరేగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారి రథోత్సవంలో పాల్గొన్నారు. నారాయణ స్వామి నామస్మరణతో యువకులు, భక్తులు రథాన్ని లాగేందుకు పోటీపడ్డారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్‌యాదవ్, ఆలయ చైర్మన్ శేఖర్‌గౌడ్, వైస్ చైర్మన్ అంజన్‌రెడ్డి, ఎంపీటీసీ గౌతిరెడ్డి సునీత, రాఘవేందర్‌రెడ్డి, అడ్వకేట్ శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసామూర్తి, రఘుమారెడ్డి, జగన్, దశరథం, శ్రీనివాసురెడ్డి, శశిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



ఎల్లమ్మతండాలో ప్రచారం చేస్తున్న డింపుల్‌రెడ్డి తదితరులు

మంచాల: భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సతీమణి చామల డింపుల్‌రెడ్డి ఆదివారం ఎల్లమ్మతండాలో ఇంటింటికి తిరిగి చేతి గుర్తుపై ఓటేసి తన భర్తను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గుండమోని జయమ్మ ఆధ్వర్యంలో డింపుల్‌రెడ్డి గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదలకు మేలు జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హునానాయక్, మల్లేశ్ మహిళా నాయకురాళ్లు పద్మ, శిల్ప, జయమ్మ, లావణ్య, వీణ, కల్పన, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

స్వయంకృషితో ఆర్థిక ప్రగతి

జెడ్పీటీసీ సభ్యురాలు జంగమ్మ



ధర్మకాంటను ప్రారంభిస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

యాచారం: స్వయంకృషితో ఆర్థిక ప్రగతి సాధించాలని జెడ్పీటీసీ సభ్యురాలు చిన్నోళ్ల జంగమ్మ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఆదివారం లక్ష్మీప్రియ ట్రేడర్స్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయాలే ముఖ్యం కాదు.. ఆర్థిక వనరుల కోసం వ్యాపారాలపై దృష్టి పెట్టాలని సూచించారు. వ్యాపారాలతోనే మంచి లాభాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డితో కలసి ఆమె ట్రేడర్స్ కార్యాలయాన్ని ప్రారంభించగా, బీఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్‌రెడ్డి ధర్మకాంటను ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్వాభాషా, పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, లక్ష్మీప్రియ ట్రేడర్స్ యజమాని తలారి మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు ఆర్థిక సాయం

తలకొండపల్లి: మండలంలోని వెల్జాల్ గ్రామంలో చెన్నకేశవస్వామి స్టేజి నాటకాన్ని చక్కటి వేషాధారణతో ప్రదర్శిస్తున్నారు. చక్కగా అభినయం చేస్తూ, నృత్యాలు, డ్యాన్స్‌లు, ఆటపాటలతో అలరిస్తున్నారు. ఆదివారం శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాను శ్రీనివాసురెడ్డి రూ. 5000 కళాకారులకు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో విష్ణు, నరసింహ, శివ, హరికృష్ణ, రామచంద్రయ్య, జంగయ్య, చెన్నయ్య, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

సీఐ శంకర్‌కుమార్

యాచారం: ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని యాచారం సీఐ శంకర్‌కుమార్ హెచ్చరించారు. ఆదివారం సాగర్‌రోడ్డుపై యాచారం పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. నిబంధనల ప్రకారమే డబ్బులు తీసుకెళ్లాలని సూచించారు. అక్రమంగా మద్యం నిల్వ ఉంచరాదన్నారు. గ్రామాల్లో ప్రశాంత ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు.

మురుగుమయం..

- వెలువడుతున్న దుర్వాసన
- దోమలు, ఈగల మోత
- రోగాల బారిన పడుతున్న స్థానికులు
- పట్టించుకోని అధికారులు



ఇళ్ల మధ్య నిలిచిన మురుగు నీరు



కాలువలో ప్రవహిస్తున్న మురుగు

తుర్కయంజాల్: మాసబ్ చెరువు నుంచి దిలావర్‌ఖాన్ చెరువుకు నీరు వెళ్లే కాలువ మురుగుమయంగా తయారైంది. చెత్తా చెదారం చేరడంతో నీరు వెళ్లే మార్గం లేకుండా పోతుంది. ఇంజాపూర్‌లోని ఇందిరమ్మ కాలనీ, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద కాలువలో పూడిక పేరుకుపోయి కుంచించుకుపోవడంతో నీటి ప్రవాహం సక్రమంగా జరగడం లేదు. దీంతో ఇక్కడ మురుగునీరు చేరి దుర్వాసన వెదజల్లుతుంది. రాత్రిళ్లు దోమలు, ఈగల మోత ఎక్కువైంది. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకునే వారు కరువయ్యారు.

మొక్కుబడిగా ఫాగింగ్...

ఇంజాపూర్‌లోని పలు కాలనీలతో పాటు, కమ్మగూడలోని కాలనీల నుంచి వస్తున్న మురుగు నీరు ఈ కాలువ ద్వారా ప్రవహిస్తోంది. వర్షాకాలంలో కురిసిన వర్షాలకు కాలువలో మట్టి పేరుకుపోయింది. దీంతో మురుగు వెళ్లేమార్గం లేక ఎక్కడికక్కడే నిలిచిపోయింది. దీంతో అక్కడ భరించలేని దుర్వాసనతో పాటు, దోమలు, ఈగలు స్వైర విహారం చేస్తున్నాయి. దోమల కారణంగా స్థానికులు రోగాల బారిన పడుతున్నారని ఆయా కాలనీ వాసులు వాపోతున్నారు. నివారణ చర్యలు చేపట్టే వారే లేరు. ఏదో మొక్కుబడిగా ఫాగింగ్ నిర్వహిస్తూ అధికారులు చేతులు దులుపుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక ఇబ్బందులు

నిజానికి చెరువులు, కుంటల్లోకి ఇళ్లలో నుంచి వెలువడే మురుగు నీరు నేరుగా చేరకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. కానీ మున్సిపాలిటీ మొత్తంలో ఒక్కటి కూడా సీవరేజ్ ప్లాంట్లు లేకపోవడంతో నేరుగా వ్యర్థాలు కాలువల ద్వారా చెరువులు, కుంటల్లో చేరుతున్నాయి. గతంలో సర్వే నెంబర్ 126లో ఎస్‌టీపీ నిర్మాణం చేపడుతామని చెప్పినప్పటికీ అది నేటికి కార్యరూపం దాల్చలేదు. ఈ చెరువుపైన ఉన్నటువంటి మాసబ్ చెరువును బడంగ్‌పేట కార్పొరేషన్, తుర్కయంజాల్, రాగన్నగూడ, కమ్మగూడలోని ఆయా కాలనీల నుంచి వస్తున్న మురుగు నీరు మొత్తం నేరుగా చెరువులోనే కలుస్తుంది.

చర్యలు తీసుకుంటాం

మురుగు నీరు నిలిచిపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమే. రెండు రోజుల్లో కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించే పనులు చేపడుతాం. కుంచించుకుపోయిన చోట వెడల్పు చేయిస్తా.

– బి. సత్యనారాయణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

బీజేపీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ శ్రీలత



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీలత

తుర్కయంజాల్: పురపాలక సంఘం పరిధి కోహెడ, ఉమర్‌ఖాన్‌గూడ, సంఘీనగర్‌కు వెళ్లే రహదారిలో తరుచుగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోవడం లేదని బీజేపీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కరాడి శ్రీలత అనిల్ అన్నారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. ఈ నెల 27వ తేదీన ఇదే రోడ్డుపై జరిగిన ప్రమాదంలో గోపిగౌడ్(18), క్రితిక్‌గౌడ్ (14) ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేశామని, అయినా స్పందన లేదన్నారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించాలని, గాయపడిన వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు బండారు వెంకటేశ్‌గౌడ్, మల్లారెడ్డి, సుధాకర్‌గౌడ్, దానయ్య, బాల్‌రెడ్డి, శివ, శ్రీహరి పాల్గొన్నారు.

కాంగ్రెస్ గూటికి బీఆర్ఎస్ మహిళా నేత



ఎమ్మెల్యే రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన రేణుక తదితరులు

అబ్దుల్లాపూర్‌మెట్: పెద్దఅంబర్‌పేట పురపాలక సంఘం బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు, 5వ వార్డు మాజీ కౌన్సిలర్ చెరుకూరి రేణుకాజగన్ ఆదివారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో 5వ వార్డు పరిధిలోని అంబేద్కర్ నగర్ కాలనీ, మైత్రి శ్రీపురం కాలనీ, భువనేశ్వర్ నగర్ కాలనీ, సత్య నగర్ కాలనీ, హరితహారం కాలనీ వాసులతో పాటు 150 మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రంగారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, కౌన్సిలర్లు బొర్ర అనురాధ, రాజేందర్, జయశ్రీ రాజు, కృష్ణారెడ్డి, మున్సిపాలిటీ మహిళా అధ్యక్షురాలు పరమేశ్వరి, నాయకులు రాజశేఖర్ రెడ్డి , జగన్, అయ్యప్పరెడ్డి, నర్సింగ్‌రావు, లక్ష్మారెడ్డి, సత్యనారాయణరెడ్డిలతో పాటు వార్డు నాయకులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఇంటింటికీ మోదీ విజయాలు



కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఆచారి

బీజేపీ జాతీయ నాయకుడు ఆచారి

ఆమనగల్లు: నరేంద్రమోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం సాధించిన విజయాలను నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వివరించాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి కోరారు. కేంద్రంలో మళ్లీ బీజేపీ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని సాకిబండతండా, ఎర్రబిక్కతండా, నుచ్చుగుట్టతండాల్లో ఆదివారం నాగర్‌కర్నూల్ బీజేపీ అభ్యర్థి భరత్‌కు మద్దతుగా ఆచారి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుని దేశాభివృద్ధికి కృషి చేశారని అన్నారు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రపంచంలోనే భారత్‌ను అగ్రగామిగా నిలిపేందుకు మోదీ కృషి చేస్తున్నారని చెప్పారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బీజేపీ ప్రభుత్వం అనేక వినూత్న పథకాలు తీసుకువచ్చిందని వివరించారు. రాష్ట్రంలో మెజార్టీ స్థానాల్లో బీజేపీ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర మీడియా కన్వీనర్ రవిరాథోడ్, నాయకులు నంగ్రియా, మహేశ్, రాము, మహిపాల్, బాలు, గోపాల్, దేవేందర్, రాములు ఉన్నారు.

ఆలయ కమిటీ ఎన్నిక

కడ్తాల్: మండలంలోని చల్లంపల్లి శివ ఆంజనేయ స్వామి దేవాలయ నూతన కమిటీని గ్రామస్తులు ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొజ్జా ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా అంజయ్యయాదవ్, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్‌యాదవ్, కార్యదర్శులుగా చంద్రశేఖర్, పవన్‌కుమార్‌రెడ్డి, బాల్‌రెడ్డి, కోశాధికారిగా శ్రీనివాస్ ముదిరాజ్, సభ్యులుగా అశోక్ రెడ్డి, రమేశ్‌గౌడ్, శ్రీశైలం, వడ్డెమోని శ్రీశైలం, శ్రీశైలం ముదిరాజ్,రాంరెడ్డి, ప్రచార కార్యదర్శులుగా శ్రీనివాస్, ప్రేమ్‌రాజ్‌యాదవ్, ధర్మకర్తలుగా అంకిత్ శాస్త్రీ, విద్యాసాగర్, మాధవరెడ్డి, దామోదర్ రెడ్డి, చిన్న నారాయణగౌడ్, పర్వతాలు యాదవ్, లక్ష్మీనారాయణగౌడ్, శ్రీశైలంగౌడ్, కృష్ణయ్య, జంగయ్యలను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ కార్యవర్గ సభ్యులను సన్మానించారు.



నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

మేడేను జయప్రదం చేయండి



బాలాపూర్‌లో వాల్ పోస్టర్ విడుదల చేస్తున్న ఏఐడబ్ల్యూటీయూ నాయకులు

బడంగ్‌పేట్: మేడేను జయప్రదం చేయాలని కోరు తూ ఆదివారం బాలాపూర్‌లోని శివాజీ చౌక్ వద్ద ఏఐడబ్ల్యూటీయూ(ఆల్ ఇండియా వర్కర్స్ ట్రేడ్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ నాయకులు వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భారత కార్మిక సంఘాల ట్రేడ్ యూనియన్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఆర్ ఝాన్సీ, సహాయ కార్యదర్శి బి భానుప్రసాద్‌లు మాట్లాడుతూ.. దేశం, రాష్ట్రంలో కార్మిక సంఘాలు కార్మికుల సమస్య పరిష్కారానికి ఏకం కావాలన్నారు. కలిసివచ్చే కార్మిక సంఘాలను కలుపుకొని హక్కుల కోసం పోరాటం చేస్తామన్నారు. దేశంలో సామాజిక ఆర్థిక రాజకీయ సమానత్వం కావాలంటే కార్మిక శక్తులన్నీ ఏకం కావాలని పిలుపునిచ్చారు. చికాగో నగర పోరాట ఫలితమే రోజుకు 8 గంటల పని దినాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పోరాడితే పోయేదేమిలేదు బానిస సంకెళ్లు తప్ప అనే నినాదాన్ని తలచుకున్నారు. మేడే రోజున పరిశ్రమల్లో పనిచేస్తున్న ప్రతి కార్మికుడు జెండా ఎగురవేయాలని సూచించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టలను నాశనం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతన జీవోలను తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ మండల కార్యదర్శి నవీన్‌కుమార్, పి సంధ్యారాణి, నాగేంద్రమ్మ, లక్ష్మీనారాయణ, ఇంద్రాల శేఖర్, జ్యోతి, మండల కమిటీ సభ్యులు ఉన్నారు.

గ్యారంటీల అమలులో విఫలం



జైపాల్‌రెడ్డి

మాడ్గుల: కాంగ్రెస్ ప్రభుత్వంపై అప్పుడే ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని మాడ్గుల మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలతో ఇది తేటతెల్లమవుతోందని స్పష్టం చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి, గడువు ముగిసినా పట్టించుకున్న పాపాన పోవడం లేదని విమర్శించారు. ఇప్పటికే చాలా మందికి రైతుబంధు సాయం అందలేదన్నారు. అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి మొదలైందని లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందాయని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు పట్టం కట్టడం ఖాయమన్నారు.

రాష్ట్రంలో బీజేపీకి 12 ఎంపీ సీట్లు వస్తాయి..

పార్టీ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి కుమార్



తలకొండపల్లి: రాష్ట్రంలో బీజేపీకి 12 ఎంపీ సీట్లు రావడం తథ్యమని బీజేపీ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ బక్కికుమార్ అన్నారు. దేశ వ్యాప్తంగా 400 పైగా ఎంపీ సీట్లు గెలుచుకొని కేంద్రంలో మూడోసారి ముచ్చటగా ప్రధానిగా నరేంద్రమోదీ బాధ్యతలు స్వీకరించడం ఖాయమని జోస్యం చెప్పారు. ఆదివారం మండలంలోని చంద్రధనలో ఆయన మాట్లాడుతూ.. మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో రోడ్‌షో కార్యక్రమం నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారిలు హాజరవుతున్నారని తెలిపారు. గట్టుఇప్పలపల్లిలో ఉ.7 గంటలకు ప్రారంభమై, మెదక్‌పల్లి, రాంపూర్, చంద్రధన, తలకొండపల్లి, పడకల్, తదితర గ్రామాల్లో రోడ్‌షో కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రాష్ట్ర, జిల్లా నాయకులు అందరు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

అబ్దుల్ బారీకి శుభాకాంక్షల వెల్లువ

పహాడీషరీఫ్: కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మహ్మద్ అబ్దుల్ బారీని నియోజకవర్గం సీనియర్ నాయకుడు సయ్యద్ అబ్దుల్ రవూఫ్, మీర్జా షాకీర్ బేగం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పూలబొకే ఇచ్చి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పార్టీలో కష్టపడే వారికి గుర్తింపు ఉంటుందన్నారు. చేవెళ్ల అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి విజయం కోసం అందరం కలిసి కట్టుగా పని చేద్దామన్నారు. కార్యక్రమంలో సయ్యద్ బిన్ హజబ్, అబ్దుల్లా బస్రావి, ఫైసల్ ఖాన్, ఉమర్ బాహమాద్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత



ఆర్థిక సాయం అందజేస్తున్న జెడ్పీటీసీ

కడ్తాల్: మండల పరిధిలోని రేక్యాతండాకు చెందిన గాంస్యానాయక్ అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ దశరథ్ నాయక్ ఆదివారం తండాకు చేరుకుని గాంస్యనాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. గాంస్యనాయక్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరిచంద్‌నాయక్, నాయకులు రాములునాయక్, ధర్మనాయక్, కోట్యానాయక్, రమేశ్, రాజు తదితరులు ఉన్నారు.

నాణ్యమైన వైద్య సేవలందించాలి

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



హాస్పిటల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

ఆమనగల్లు: వైద్యులు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలను పొందాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు. వ్యాపార దృక్పథంతో కాకుండా మానవత దృక్పథంతో వైద్యులు పని చేయాలని ఆయన కోరారు. ఆమనగల్లు పట్టణంలో ఆదివారం డాక్టర్ శివ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యూ లైఫ్ హాస్పిటల్‌ను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైద్యులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు. మారుమూల గ్రామాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి స్థాయి పెంచి నిరంతరం ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు.ప్రైవేటు ఆస్పత్రులు ప్రజలకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ అనితవిజయ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ జంగయ్య, కెఎస్ఆర్ సేవాదళం అధ్యక్షుడు మెకానిక్ బాబా, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్, పట్టణకాంగ్రెస్ అధ్యక్షుడు మానయ్య, కాంగ్రెస్‌పార్టీ నాయకులు కృష్ణనాయక్, పరమేశ్, ఖాదర్, ఖరీం, ఫరీద్, ఫిరోజ్, మహేశ్, కుమార్, సుధాకర్, నరేశ్, జగన్, రమేశ్ పాల్గొన్నారు.



భానుడి ఉగ్రరూపం.. బతుకు చిత్రం

రోజురోజుకూ విపరీతంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు రోజువారీ కూలీలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఎండలకు భయపడి ఇంట్లో ఉంటే పూటగడవని పరిస్థితి. కడుపు మాడ్చుకోని.. ఇంట్లో ఉండలేక.. ఓ మహిళ తన నెలల వయస్సున్నా చిన్నారిని తీసుకుని అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో ఆదివారం మండుటెండలో ప్లాస్టిక్ సామాన్లు విక్రయిస్తూ కనిపించింది. ఎండ వేడికి ఆ చిన్నారి తట్టుకోలేక ఏడుస్తుండడంతో చెత్తను ఎత్తే ప్లాస్టిక్ వస్తువుతో ఆ చిన్నారికి విసనకర్రలా గాలిని ఊపుతూ..అవస్థలు పడుతున్న దృశ్యం అక్కడి వారిని బాధించింది. – అబ్దుల్లాపూర్‌మెట్

కేసీఆర్‌ను కలిసిన కార్యకర్త



కడ్తాల్: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నాగర్‌కర్నూల్ రోడ్‌షోలో పాల్గొన్న మాజీ సీఎం కేసీఆర్‌ను కడ్తాల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల సోషల్ మీడియా కన్వీనర్ సాయికుమార్ కలిశారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ లో క్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించినట్లు పేర్కొన్నారు.